

నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కడప : ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పెండింగ్ లేకుండా నిర్దేశిత లక్ష్యం మేరకు పూర్తి చేయాలని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడ సచివాలయం నుండి ఉచిత ఇసుక సరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల ఫిల్లింగ్ యాక్షన్ ప్లాన్, తాగునీటి సరఫరా, సానుకూల ప్రజా అవగాహన, ఎంఎస్ఎంఈల సర్వేతో పాటు నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు, స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి కలెక్టర్‌తోపాటు ఎస్పి అశోక్‌కుమార్, జెసి అదితి సింగ్ హాజరయ్యారు. విసి ముగిసిన అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 19న మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలన్నారు.

ఉపాధి కూలీల ఆకలి కేకలు

ఉపాధి పనులకు వెళ్లే కూలీలకు ఆకలి కేకలు తప్పడం లేదు. రోజా పనికి వెళ్లి చమటోడ్చి పనిచేస్తే కేవలం రూ.250-280 లోపు మాత్రమే కూలి వస్తుంది. ఆ కూలి డబ్బులు కూడా ప్రభుత్వం నెలల తరబడి చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తోంది. దీంతో కుటుంబం మొత్తం కడుపు మాడ్చుకుంటూ జీవనం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కుటుంబ పోషణకు అప్పులు చేసుకుంటూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజా జిల్లాలో వేల కుటుంబాల వారు ఉపాధి పనులకు వెళుతూ కుటుంబాలను పోషించుకుంటున్నారు.



చాపాడు మండలంలో పనులు చేస్తున్న కూలీలు

మూడు నెలలుగా బకాయిల కోసం ఎదురు చూపులు

కూలి డబ్బులు చెల్లించకుండానే పనులకు రావాలని ఒత్తిడి

ఉమ్మడి కడప జిల్లాలో రూ.64 కోట్ల బకాయిలు

ప్రజాశక్తి - చాపాడు/రాయచోటి

ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో రూ.64 కోట్లు కూలీలకు వేతనాలు చెల్లించాల్సి ఉంది. ఉపాధి హామీ చట్టం నిధుల కింద పల్లె పండుగ, మినీ గోకులాల ఏర్పాటుకు కూడా కోట్లాది రూపాయలు ప్రభుత్వం బకాయిలు చెల్లించాల్సి ఉంది. కడప జిల్లా వ్యాప్తంగా ప్రతి నెలా 40 వేల కుటుంబాల వారు ఉపాధి పనులకు హాజరవుతున్నారు. 4 నుంచి 5 లక్షల మంది కూలీలు పనులకు వెళు న్నారు. ఫిబ్ర వరిలో 37,430 కుటుంబాలకు రూ.11 కోట్లు, మార్చి నెలలో 47352 కుటుంబాలకు సంబంధించి రూ.13 కోట్లు, ప్రస్తుతం ఏప్రిల్‌లో 40206 కుటుంబాల వారికి రూ.7 కోట్లు ఉపాధి కూలీలకు బకాయిలు రావాల్సి ఉంది. ఇందులో 8500 కుటుం బాలకు చెందిన 50 వేల మంది ఎస్‌సి కులాలకు చెందిన వారు, 400 ఎస్‌టి కుటు ంబా లకు చెందిన 4వేల మంది పను లకు హాజర వు తున్నారు. అన్నమయ్య జి ల్లాలో ప్రతినెలా 50 వేల కుటుంబాల వారు పనులకు హాజర వుతున్నారు. 5 లక్షల నుంచి 6 లక్షల మంది ఉపాధి కూలీలు పనులకు హాజ రవుతున్నారు. ఫిబ్రవరికి సంబంధించి 51 583 కుంటుంబాలకు రూ. 16 కోట్లు, మార్చికి 44393 కుటుంబాలకు సంబంధించి రూ.13 కోట్లు ఏప్రిల్‌కు సంబంధించి 24422 కుటుంబాల వారికి రూ. 4.23 కోట్లు ఉపాధి కూలీలకు నగదు జమ కావాల్సి ఉంది. వీరిలో 8 వేల ఎస్‌సి కుటుంబాలకు సంబంధించి 85 వేల మంది, 1300 ఎస్‌టి కు లాలకు సంబంధించి 15 వేల మంది ఉపాధి పనులకు వెళ్తు న్నారు. ఇలా పేద మధ్య తరగతికి చెందిన ఉపాధి పనులకు హాజరయ్యే కూలీ లకు నెలల తరబడి బకాయిలు చెల్లించ కుండా ప్రభుత్వం జా ప్యం చేయడం అన్యాయమని ప్రజా సంఘాల వారు పేర్కొ ంటున్నారు. రోజూ ఏదో ఒక మండలంలో నిరసనలు తెలు పుతున్నా ప్రభు త్వం ఏమాత్రం పట్టించుకోవడం లే దు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్పందించి పెండింగ్‌లో ఉన్న మూడు నెలల బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతున్నారు. లేనిపక్షంలో పేద ప్రజలు కూడా ఉపాధి పనులకు దూరమయ్యే పరిస్థితి కన్పిస్తుంది. ఇదిలా ఉంటే రోజూ కూలీల సంఖ్యను పెంచాలని జిల్లా ఉన్నతాధికారులు మండల స్థాయి సిబ్బందిపై ఒత్తిడి చేస్తున్నారు. వేసవి సీజన్ ప్రారంభం కావడంతో కూలీలకు పనులు చూపాలని కోరుతున్నారు. మూడు నెలలుగా కూలి అందకపోవడంతో పనులకు వచ్చేందుకు కూలీలు ఆసక్తి చూపడం లేదు. ఇతరత్రా వ్యవసాయ పనులకు వెళుతూ జీవనోపాధి పొందుతున్నారు. ప్రభుత్వం పాత బకాయిలను విడుదల చేస్తే కూలీల సంఖ్య కూడా పెరిగే పరిస్థితి ఉంటుందని తెలుస్తుంది.



ఏడు వారాల కూలి డబ్బు రావాలి

ఏడు వారాలకు సంబంధించిన కూలి డబ్బు రావాల్సి ఉంది. రోజూ పనికి వెళు తున్నా పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. గతంలో ఒక వారం పనికి వెళితే మరో వారంలో కూలి డబ్బులు జమ అయ్యేది. ప్రస్తుతం నెలల తరబడి బకాయిలు చెల్లించడం లేదు.

- ఓబులేసు, అనంతపురం గ్రామం, చాపాడు మండలం.



బిల్లులు వెంటనే చెల్లించాలి

ఉపాధి పనులు చేసిన కూలీలకు 15 రోజులకు ఒకసారి బిల్లులు చెల్లించాలి. మూడు నెలలుగా బిల్లులు చెల్లించలేదు. జీవనం సాగించ డానికి ఇబ్బందిగా ఉంది. కూలీలకు పనిముట్లు కూడా ఉచితంగా పంపిణీ చేయాలి. కూలి కూడా పెంచాలి. ఉదయం, సాయంత్రం పనులు కల్పించాలి.

- రెడ్డెప్ప ఉపాధి కూలీ, మద్దెలవాడ్లపల్లి, రాయచోటి మండలం.



కూలి త్వరగా చెల్లించాలి

నేను ఉపాధి పనులకు వెళ్లి కుటుంబాన్ని పోషిం చుకుంటున్నా. గతంలో వారానికి ఓ సారి డబ్బుపడేది. ఇప్పుడు రెండు నెలలుగా ఇవ్వలేదు. కుటుం బం గడవ డం కష్టంగా ఉంది. ఉపాధి పనులు ముగి ంచేసి వ్యవసాయ పనులకు వెళ్లాలంటే అవి కూడా లేవు. కుటుంబ పోషణకు ఆసరాగా ఉన్న ఉపాధి పనులను సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించాలి.

-కె.అస్సానమ్మ, సోమిరెడ్డిపల్లె, బి.మఠం.



ఉపాధి పనులు కల్పించాలి

ఈ ఏడాది మా గ్రామంలో ఇంతవరకు ఉపాధి పనులు మొదలు పెట్టలేదు. ప్రస్తుతం గ్రామీణ ప్రాం తాలలో వ్యవసాయ పనులు కూడా లేవు. సరుకుల ధరలు కూడా పెరిగి పోయాయి. అధికా రులు స్పందించి వెంటనే ఉపాధి హామీ పనులను తమ గ్రామంలో ప్రారంభించాలి. గతంలో చేసిన పనులకు బిల్లులు వెంటనే అధికారులు చెల్లించాలి.

- ఎస్.వెంకటరమణ ఉపాధి కూలీ, మాధవరం గ్రామం, రాయచోటి .



గాలివీడు మండలంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు



ఆందోళనపడొద్దు

ఉపాధి హామీ పనులకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా దాదాపు 3 నెలలు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకెళ్లాం. మూడు రోజులలో ఉపాధి హామీ బిల్లులు చెల్లిస్తాం. ఉపాధి కూలీలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

- వెంకటరత్నం, డ్వామా పీడీ, రాయచోటి.

ఆత్మహత్యా...లాకప్‌డెత్తా!?

కడపలో అనుమానాస్పదస్థితిలో యువకుడి మృతి
కస్టోడియల్ కేసు నమోదు
జమ్మలమడుగు డిఎస్‌పితో విచారణ

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో గంజాయి కేసు నిందితుడైన సోను అలియాస్ పాండు (23) గురువారం అను మానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన కలకలం రేపింది. పోలీ సులు, మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం..కడప నగరంలోని నకాష్ వీధికి చెందిన సోను కొంతకాలంగా జులాయిగా తిరిగేవాడు. గంజాయి స్మగ్లింగ్‌లో రాటుదేలాడు. ఇతను ఎన్‌డిపి ఎస్ యాక్టు కింద రెండు గంజాయి కేసుల్లో నింది తునిగా ఉన్నాడు. నిందితుడిని బుధ వారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనం తరం పోలీస్ కస్టడీలో ఉంచారు. కస్టడీలో ఉన్న నిందితుడైన సోను రాత్రి పోలీస్‌స్టేషన్‌లోని బాత్ రూము కిటికి గ్రిల్స్‌కు చొక్కాతో ఉరేసుకుని ఆత్మ హత్య చేసుకోవడంపై అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. నిందితుడు వాస్తవంగా కడుపు నొప్పిని భరించలేకే ఆత్మహత్య చేసుకున్నాడా, లేక పోలీసుల విచా రణలో భాగంగా లాకప్‌డెత్‌కు గుర య్యాడా అనే అంశం సందే హాస్ప దంగా మారింది. ఎస్‌పి స్పందించి సిసి ఫుటేజ్‌లు, ఇతర ఆధారాలను పరిశీలించిన అనంతరం బద్వేల్ ఆర్ డిఒతో పంచనామా చేయించారు. అనంతరం 196 బిఎన్ఎస్ సెక్షన్ కింద కస్టోడియల్ కేసుగా నమోదుకు ఆదేశించారు. అనంతరం జమ్మలమడుగు డిఎస్‌పిని విచారణాధికారిగా నియమించారు. మృతుని తల్లి చాను కుమారుని మృతిపై మీడియాతో మాట్లాడుతూ సోను కడుపునొప్పిని భరించలేకే మృతి చెందినట్లు పేర్కొనడం గమనార్హం. మృతుని తల్లి మాటల వెనుక పోలీసుల ఒత్తిడి ఏమైనా ఉన్నదా అనే అంశం తెలియడం లేదు.



సోను అలియస్ పాండు

టిజిపి ఎస్ఇగా వెంకటరామయ్య

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

తెలుగుగంగ ప్రాజెక్టు ఎస్ఇగా డి.వెంకటరామయ్య నియమితులయ్యారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. తెలుగుగంగ ప్రాజెక్టు ఎస్ఇగా వచ్చిన విజయగోపాల్ ఉద్యోగోన్నతిపై విజయవాడకు వెళ్లారు. ఆయన స్థానంలో కడప నీటిపారుదల శాఖ క్వాలిటీ కంట్రోల్ విభాగపు ఇంజినీర్ మునీర్‌బాషా ఇన్‌ఛార్జి బాధ్యతలు నిర్వహించారు. ఆర్నెళ్ల కిందటి నుంచి రాష్ట్ర నీటి పారుదల శాఖ విభాగంలో వరుస రిటైర్మెంట్లు, బదిలీల నేపథ్యంలో నీటిపారుదల శాఖ ఖాళీగా దర్శనమిస్తోంది. కడప ఇరిగేషన్ రెగ్యులర్ విభాగపు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌కు ఎస్ఇగా బాధ్యతలు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈయన మూడు నెలల కిందటి వరకు తెలుగుగంగ ఎస్ఇగా విధులు నిర్వహించిన సంగతి తెలిసిందే. రెండు నెలల కిందటి బదిలీల్లో భాగంగా ఇరిగేషన్ రెగ్యులర్ విభాగపు ఇఇగా విధులకు మాత్రమే పరిమితమయ్యారు. తాజా బదిలీల్లో భాగంగా మరోసారి టిజిపి సూపరింటెండింగ్ బాధ్యతలను స్వీకరించడం గమనార్హం.



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలియజేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు, డీఎస్సీ నిరుద్యోగ అభ్యర్థులు

డిఎస్‌సి నోటిఫికేషన్ ఇవ్వకపోతే ఆందోళన

- డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ అమలుచేయకుండా డిఎస్‌సి కాలయాపన పేరుతో వాయిదాలు వేస్తూ నిరుద్యోగుల చేతికి చిప్ప నిచ్చిందని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న మండిపడ్డారు. డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరుతూ కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి కడప కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ వినూత్న రీతిలో భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి ఓటేసిన పాపానికి రాష్ట్రంలో నిరుద్యోగుల చేతికి ప్రభుత్వం చిప్పనిచ్చిందన్నారు. డిఎస్‌సిపై మొదటి సంతకం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు గడిచిన తొమ్మిది నెలలు కావస్తున్నా నోటిఫికేషన్‌ను మాత్రం విడుదల చేయడంలో జాప్యం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే నిరుద్యోగులు సంవత్సరాల తరబడి కోచింగ్ సెంటర్లలో కోచింగ్ తీసుకుంటూ, ఖర్చులు భరిస్తూ వయోభారంతో సతమతం అవుతున్నారని చెప్పారు. వెనుకబడిన రాయలసీమ లాంటి ప్రాంతంలో ఉద్యోగులు రాకపోవడంతో వలసలు బాట పడు తున్నారని తెలిపారు. మరికొంతమంది ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా పాలకులకు పట్టడం లేదన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ముడియం చిన్ని, వీరణాల శివకుమార్ మాట్లాడుతూ కాలయా పన లేకుండా తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేసి హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో జిల్లా ఉపాధ్యక్షులు రెబ్బా.నరసింహులు, జిల్లా సహాయ కార్యదర్శి ఆదిల్, నగర కార్యదర్శి విజయ్, జిల్లా కమిటీ సభ్యులు విశ్వనాథ్, మేరి కుమార్, నిరుద్యోగ అభ్యర్థులు పాల్గొన్నారు.

కార్మికుల తొలగింపు నిర్ణయం దారుణం

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం 60 ఏళ్లు నిండిన మున్సిపల్ కార్మికులను తొలగించే నిర్ణయం తీసుకోవడం దారుణమని మున్సిపల్ జిల్లా ఉపాధ్యక్షులు కంచుపాటి తిరుపాల్ అన్నారు. గురువారం కార్పొరేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ప్రజా ఆరోగ్యం కోసం తమ ప్రాణాలను, కుటుంబ సభ్యుల ప్రాణాలను కూడా ఫణంగా పెట్టి పనిచేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వాన్ని నమ్మి ఓటు వేసిన వారు ఉన్నారని గుర్తించాలని కోరారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం 60 సంవత్సరాల అవుట్ సోర్సింగ్ కార్మికులకు రిటైర్మెంట్ వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. సిఐటియు నగర అధ్యక్షులు చంద్రా రెడ్డి మాట్లాడుతూ 20 సంవత్సరాల పైబడి అతి తక్కువ జీతంతో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులను తక్కువ జీతంతోనైనా పర్మినెంట్ చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇతడి ప్రకాష్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. **బద్వేలు :** మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వి.వి నరసింహారెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ పట్టణ అధ్యక్షులు పులి శ్యాం ప్రవీణ్ మాట్లాడుతూ గతంలో చంద్రబాబునాయుడు కార్మికులకు పలు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత విస్మరించడమేగాక వారి కడుపులుకొట్టే చర్యలు పాల్పడ్డం దారుణమనాఇ వాపోయారు. సమస్యలు పరిష్కరించకపోతే రానున్న కాలంలో స్థానికంగా నిరవధిక సమ్మె చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు షేక్ మస్తాన్ షరీఫ్, యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యాలహరి, ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు, కార్యదర్శులు నాగరపు సత్యరాజు,బద్వేలు ప్రవీణ్ కుమార్, కోశాధికారి కాలువ శివకుమార్, కమిటీ సభ్యులు ఇండ్ల చంద్రశేఖర్ కార్మికులు చిన్నరాజు,బాబు, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న మున్సిపల్ కార్మికులు

పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి : డిసిసి

ప్రజాశక్తి - కడప

నూతన కమిటీ సభ్యులు పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని డిసిసి అధ్యక్షులు ఎన్. విజ యజ్యోతి పేర్కొ న్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులుగా నియ మితులైన వారికి ఆమె కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియామక పత్రాలను అందజేశారు. కొత్తగా నియమితులైన కమిటీ సభ్యుల వివరాలను ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రధాన కార్యదర్శులుగా సయ్యద్ గౌస్ పీర్, (కడప), సులోచనమ్మ (ఎర్రగుంట్ల), వై.అచ్యుత రాజు (బద్వేలు), పి.శివరెడ్డి (కమలాపురం), జిల్లా ఉపాధ్యక్షులుగా టి.సుబ్రమణ్యం (వేంపల్లి), సిరాజుద్దీన్ (కడప), కె.ప్రసాద్ గౌడ్ (కడప), కార్యదర్శులుగా కె.బీ.ఏకాదశి రెడ్డి (పెండ్లిమర్రి మండలం), పి.చిన్న వెంకట స్వామి (జమ్మలమడుగు), ఎస్.అమరనాథ్ రెడ్డి (బి.మటం), ఎ.యల్లయ్య (ప్రొద్దుటూరు), జి.రమేశ్ (పులివెందుల) నియమించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారందరూ ఈ సందర్భంగా పార్టీ పటిష్టత కోసం నిబద్ధతతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీ ఖాన్, పులివెందుల, జమ్మలమడుగు, కమలాపురం సమన్వయకర్తలు ధ్రువ కుమార్ రెడ్డి, శివ మోహన్ రెడ్డి, అశోక్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ వైస్ చైర్మన్ సయ్యద్ ఖాజా మైనుద్దీన్, శ్యామలమ్మ, గౌరీ దేవి, స్టేట్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి రఫిక్ ఖాన్, హరి ప్రసాద్, పి.డి. సంజయ్ కాంత , షేక్ నీలం, సిద్ధిక్, ముబారక్ పాల్గొన్నారు.



నూతన కమిటీ డిసిసి అధ్యక్షులు విజయజ్యోతి

వేసవి అలవెన్స్ ఇవ్వాలి : వ్య.కా.స

ప్రజాశక్తి-అట్లూరు

ఉపాధి కూలీలకు వేసవి అలవెన్సు ఇవ్వాలని మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఇ. రమణయ్య పేర్కొన్నారు. ఈనెల 21న కడప కలెక్టరేట్ వద్ద నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక దేవనగర్‌లో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టానికి ప్రమాదం ముంచుకొచ్చిందన్నారు. బిజెపి ప్రభుత్వం ఈ పథకానికి నిధులు తగ్గించి కూలీల కడుపు కొడుతోందన్నారు. ఇక నుంచి రెండు పూటల పనులు చేయాలని, వేసవి వేతనం రద్దు చేస్తున్నట్లు ప్రకటించిందని పేర్కొన్నారు. ప్రతి వారమూ కొలతలు తీసినప్పుడు టెక్నికల్ అసిస్టెంట్‌తో ధ్రువీకరణ పత్రం తీసుకోవాలని కొత్త కొత్త నిర్బంధనలు పెట్టింది. ఈ పనులు ఒత్తిడితో కూలీలే మాకొద్దు బాబోయ్ అని ఎలా కేంద్ర ప్రభుత్వం దుర్మార్గమైన కొట్రకు పాల్పడింది. కూలీల కోసం వచ్చిన నిధులను కాంట్రాక్టర్లకు దళారీలకు కట్టబెట్టడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటుందని వాపోయారు. డిమాండ్ల సాధన కోసం 21న నిర్వహించబోయే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రవిచంద్ర ,యేసు ,స్వప్న , రాణమ్మ, స్వరూప రాణి,సరోజనమ్మ పాల్గొన్నారు

పిల్లలను ప్రభుత్వ బడిలోనే చదివించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - బద్వేలు : విద్యార్థులు సర్వతో ముఖాభివృద్ధి సాధించాలంటే పిల్లలను ప్రభుత్వ బడిలోనే చదివించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 'ప్రభుత్వ బడిలోనే విద్యార్థులను చేర్పిద్దాం' అనే నినాదంతో బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లె, సురేంద్ర నగర్, గుంతపల్లె గ్రామాలలో కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగం పట్ల ప్రభుత్వానికున్న సవతి తల్లి ప్రేమ వల్ల నానాటికి ప్రభుత్వ బడి నిరాధారణకు గురవుతుందని పేర్కొన్నారు. కార్పొరేట్ మాయాజాలంలో పడి విద్యార్థుల తల్లిదండ్రులు లక్షలాది రూపాయల ఫీజులను వెచ్చిస్తూ ఆర్థికంగా చితికి పోతున్నారన్నారు. ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థులు అన్ని రకాలుగా రాణించగలరన్నారు. పేదలకు విద్య అందాలంటే ప్రభుత్వ బడి బతకాలన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి.శివప్రసాద్, బద్వేల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, కె.సుధాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.మస్తాన్ వలి, ఎన్.పవన్ కుమార్ పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలు తగ్గించకపోతే ఉద్యమిస్తాం : వైసిపి

ప్రజాశక్తి - కడప : ఎన్నికల సమయంలో విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ప్రగల్భాలు పలికిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే విద్యుత్ ఛార్జీల పేరుతో పేద ప్రజల నడ్డి విరిస్తున్నాడని వైసిపి కడప జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి విమర్శించారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు కూటమి ప్రభుత్వంలో అన్ని వస్తువుల రెట్లు అమాంతంగా పెరిగిపోయాయి అన్నారు.



మాట్లాడుతున్న పి. రవీంద్రనాథ్‌రెడ్డి

దాడి ఆటవికం

ప్రజాశక్తి - కడప అర్బన్

అన్యాయంగా తమపై కేసు పెట్టారని, కోర్టుకు వెళుతున్న సమయంలో ప్రత్యర్థులు కాపు కాచి దాడి చేయడం ఆటవికమని బాధితుడు షబ్బీర్‌అహ్మద్ ఖాన్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం అల్మాస్‌పేటలోని తన స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ కలహాల కారణంగా అన్యాయంగా తమపై కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తమపై బంధువులే దాడి చేశారని ఆరోపించారు. గాయపడిన తాను రిమ్స్‌లో చేరి చికిత్స పొందానని పేర్కొన్నారు. కేసు పెట్టిన వారు భయపడలేదని, మళ్లీ దాడి చేస్తామని బెదిరిస్తున్నారని చెప్పారు.

ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు పాటించాలి : జడ్జి

ప్రజాశక్తి - కడప వేసవికాలంలో పిల్లల విద్య ఆరోగ్య విషయాల పట్ల తగు జాగ్రత్తలు వహించాలని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ ఆదేశించారు. గురువారం ఆయన కడప నగరంలో ఉన్న ప్రభుత్వ బాలుర వసతి గృహం, ప్రభుత్వ పరిశీలన గృహాన్ని సందర్శించారు. పరిసరాలను, జీవన పరిస్థితులు, ఆరోగ్యం పరిశుభ్రత ఆహారం మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్య విలువైనది క్రమశిక్షణతో అభ్యసించాలి పని సూచించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ దృష్టికి తీసుకొని రావచ్చును అన్నారు. ఆయన వెంట హాస్టళ్ల సూపరింటెండెంట్ వీరయ్య, డిస్ట్రిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సుభాష్ యాదవ్, వైద్యాధికారిణి లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి - కడప

విజయం సాధించిన క్రీడాకారులు జాతీయ పోటీలకు ఎంపిక అవుతారని కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ మునిష్ మీనా అన్నారు. వైఎస్ఆర్ ఇండోర్ స్టేడియంలో రెండు రోజుల పాటు నిర్వహించిన హైదరాబాద్ రీజినల్ స్థాయి బ్యాడ్మింటన్-2025 పోటీలు గురువారం ముగిశాయి. ప్రతిష్టాత్మక క్రీడా పోటీలకు హైదరాబాద్ రీజియన్ పరిధిలోని 29 కేంద్రీయ విద్యాలయాల నుంచి అండర్ 14, 17, 19 విభాగాల్లోని బాల, బాలికలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ దాదాపు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 29 స్కూల్స్ కి చెందిన 116 మంది విద్యార్థులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్నారన్నారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. పోటీలు ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ జిలానిబాషా పర్యవేక్షించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


ఎస్‌సిల చిరకాల కోరిక నెరవేరింది

ప్రజాశక్తి - కడప అర్బన్

ఎస్‌సిల వర్గీకరణతో వారి చిరకాల కోరిక నెరవేరిందని టిడిపి 26వ డివిజన్ ఇన్‌ఛార్జి చవలముడి శంకర్ పేర్కొన్నారు. గురువారం మసాపేట డివిజన్ కార్యాలయంలో స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు మాజీ ప్రభుత్వ న్యాయవాది గడ్డ గుర్రప్ప, లిడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ గొడుగునూరు రాజశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న కీలక నిర్ణయం ఎస్‌సి వర్గీకరణ ఆర్డినెన్స్‌కు ఆమోదం లభించడమన్నారు. గొప్ప నిర్ణయానికి కీలకంగా మద్దతు ఇచ్చిన రాష్ట్ర కూటమి ఎమ్మెల్యేలకు, మంత్రులకు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కి, మాదిగ కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్‌సి వర్గీకరణకు మార్గం సుగమం కావటం శుభపరిణామమని పేర్కొన్నారు. సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మసాపేట శివ, ఎస్‌సి సెల్ నగర ప్రధాన కార్యదర్శి రాయుడు, అనిల్, వీరయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఒబిసి కులాల జనాభాను లెక్కించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ : భారతదేశ అభివృద్ధి వెనుకబడిన తరగతులైన ఒబిసి అభివృద్ధితో ముడిపడి ఉందని, అన్ని రాజకీయ పార్టీలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని ఎపి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకరరావు పేర్కొన్నారు. గురువారం హరిత హోటల్ విలేకరుల సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ త్వరలో నిర్వహించబోయే జన గణ నతో పాటే, ఒబిసి కులాల జనాభాను ప్రత్యే కంగా లెక్కించాలని కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాల కు విజ్ఞప్తి చేశారు. బిసిలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశంలో లింగమూర్తి, కళ్యా సుధాకర్, నాయకులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న శంకరరావు

కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ గౌస్‌పీర్

ప్రజాశక్తి - కడప అర్బన్

పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ గౌస్‌పీర్‌ను అధి ష్టానం నియమిం చింది. గురు వారం నగరంలోని స్థానిక కాంగ్రెస్ కార్యాల యంలో విజయ జ్యోతి ఆధ్వర్యంలో సయ్యద్ గౌస్ పీర్‌కు నియమాక పత్రాన్ని అందజేశారు. విజయ జ్యోతికి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గౌస్ పీర్ మాట్లాడుతూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల, డిసిసి అధ్యక్షులు విజయ జ్యోతికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. పదవి బాధ్యతను మరింత పెంచిందని చెప్పారు. అందరినీ కలుపుకుని పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి అహర్నిశలు కలిసి పని చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తేవడమే లక్ష్యంగా ముందుకు వెళ్తానని చెప్పారు.



నియామక పత్రం అందుకుంటున్న గౌస్‌పీర్



నిరసన వ్యక్తం చేస్తున్న సిఐటియు, మున్సిపల్ వర్కర్స్ నాయకులు

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధర్నా చేస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని సిఐటియు కార్యదర్శి దాసరి విజయ్, అధ్యక్షులు ఏసుదాసు తెలిపారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద గురువారం పెద్ద ఎత్తున నిరాహార దీక్ష చేస్తూ మున్సిపల్ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారితోపాటు మున్సిపల్ యూనియన్ కార్యదర్శి ఎస్.శేఖర్ మాట్లాడుతూ యూనియన్ రాష్ట్ర నాయకులు పది నెల నుంచి పారిశుధ్య కార్మికుల సమస్యలు తీర్చాలని అనేకసార్లు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. తప్పని సరి పరిస్థితిలో మూడు రోజుల నుండి ఉద్యమాలు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వస్తే పారిశుధ్య కార్మికుల బతుకులలో వెలుగులు నింపు తారని అను కున్నామన్నారు. ప్రయివేట్ వ్యక్తుల కోసం కార్మికుల నెత్తిన నిప్పుల కుంపటి పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించే వరకు పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. మైఖేల్, పుల్లయ్య, మధు, ఓబులేసు, కార్మికులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల్లో పొగ పీల్చడం ప్రమాదకరం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఎక్కడైనా అగ్ని ప్రమాదంలో చిక్కుకున్నట్లయితే మంటలతోపాటు పొగ కూడా వస్తుందని, ఆ పొగ పీల్చడం ప్రమాదమని సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి రఘునాథ్ పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ హై స్కూల్‌లో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు పొగ కణాలు పీల్చకుండా మన దగ్గర ఉన్న చేతి రుమాలు లేదా టవల్ నీటిలో తడిపి మొహానికి కట్టుకొని ప్రాణాలను కాపాడుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయుడు గురప్ప, అగ్నిమాపక సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం పులివెందుల చైతన్య డిగ్రీ కాలేజీలో అగ్ని ప్రమాదాల పట్ల విద్యార్థులకు డెమో ద్వారా ఫైర్ ఆఫీసర్ సునీల్‌కుమార్ అవగాహన కల్పించారు. అగ్గి ప్రమాదం జరిగితే ఎలా రక్షణ చేసుకోవాలో వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నారాయణరెడ్డి, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.


విజేతలతో ఉపాధ్యాయులు

ఐఎన్‌టిఎస్‌ఒ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

జాతీయస్థాయిలో జరిగిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సర్చ్ ఒలింపియాడ్ ఫలితాల్లో శ్రీ చైతన్య ప్రొద్దుటూరు విద్యార్థులు విజయదుందుభి మోగించారని ఆ పాఠశాల ఎజీఎం నాగిరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తమ విద్యార్థులు గ్రాండ్ ప్రైజ్ కింద ఐదుగురికి లాప్‌టాప్‌లు, మొదటి బహుమతి కింద 9 మందికి ట్యాబ్‌లు, రెండవ బహుమతిగా ఏడుగురికి, మూడో బహుమతిగా 14 మందికి, నాలుగు బహుమతిగా 15 మందికి, ఐదో బహుమతిగా 15 మందికి వీటితోపాటు కన్సోలేషన్ ప్రైస్, గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్లు 618 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. అత్యుత్తమ విద్యా బోధన, ఉన్నతమైన ఉపాధ్యాయుల పర్యవేక్షణతో ఈ విజయం సాధ్యమైందన్నారు. విద్యార్థులను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. కో-ఆర్డినేటర్ మురళీధర్, ప్రిన్సిపల్ రహమతుల్లా, వినోద్‌కుమార్, కీర్తన, హైందవి, తమాలి రమేష్ పాల్గొన్నారు.

పార్టీకి ఎల్లవేళలా కృతజ్ఞతతో ఉంటాం

జమ్మలమడుగు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎస్.నాగేశ్వరరెడ్డి, మల్లికార్జున

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్



చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న వైస్ చైర్మన్

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని 30 మార్కెట్ యార్డ్ కమిటీ నియా మకాల్లో జమ్మల మడుగు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సింగంరెడ్డి నాగేశ్వర్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా తుమ్మలూరు మల్లి కార్జునను నియమించింది. ఆ మేరకు వారు గురువారం టిడిపి కార్యాలయంలో మాట్లాడుతూ పార్టీని నమ్ముకొని చిత్తశుద్ధితో పని చేస్తున్నామన్నారు. మమ్మల్ని గుర్తించి ఈ బాధ్యతలు ఇచ్చినందుకు పార్టీకి ఎల్లవేళలా కృతజ్ఞతతో ఉంటామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్‌బాబు, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీలు నారాయణరెడ్డి, శివనాథరెడ్డి, దేవగుడి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు సహకరించిన నియోజకవర్గ కార్యకర్తలకు, మార్కెట్ కమిటీ అధికారులకు కొత్తగా నియమితులైన డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. తమ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించి, కమిటీ అభివృద్ధికి, రైతులకు తోడ్పడతామని తెలిపారు. పెద్దలను సంప్రదించి కమిటీ ప్రమాణ స్వీకార తేదీని త్వరలోనే ప్రకటిస్తామని వారు తెలిపారు.

క్రైం కార్నర్

కల్వర్టు ఢీకొన్న స్కూటర్ : ఒకరు మృతి

- మరొకరికి స్వల్ప గాయాలు

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

మైదుకూరు మండలం ఆదిరెడ్డిపల్లి సమీపంలో బుధవారం రాత్రి ద్విచక్ర వాహనం కల్వర్టును ఢీకొని ఒకరు మృతి చెందగా, మరొకరికి గాయాలయ్యాయి. పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. వ్యాపార నిమిత్తం ప్రొద్దుటూరుకు చెందిన సిద్దయ్య గిద్దలూరుకు వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనంలో వెనుక వైపు ఉన్న మృతుడి సోదరుడు జమ్మయ్యకు గాయాలయ్యాయి. మృతుడి దగ్గర రూ.3 లక్షల నగదు ఉన్నట్లు గుర్తించిన 108 వాహన సిబ్బంది మానవత్వం చాటుకొని డబ్బును సిద్దయ్య బంధువులకు అప్పగించారు. గాయపడిన జమ్మయ్యను మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా చేపడుతున్న కల్వర్టు వద్ద ఎలాంటి ప్రమాద సూచిక లేకపోవడంతో ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

బైక్‌ను కారు ఢీకొన్న ప్రమాదంలో మరొకరు..

ప్రజాశక్తి - చక్రాయపేట

గండి క్షేత్రం సమీపంలో బైక్‌ను వెనక వైపు నుంచి కారు ఢీకొన్న సంఘటనలో సుబ్బిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. కారు డ్రైవర్ పరారులో ఉన్నాడు. మృతుడిది గండికోవూరు గ్రామం సుబ్బిరెడ్డిగారి రాజగోపాల్‌రెడ్డి కుమారుడు. శ్రీకాంత్‌కు భార్య, ఒక కుమారుడు ఉన్నారు. మృతు ని తల్లి సరస్వతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఆర్కేవ్యాలీ ఎస్ఐ తిరుపాల్ నాయక్ తెలిపారు. కుటుంబాన్ని పోషించే శ్రీకాంత్ మృతి చెందినముతో భార్య, బిడ్డ, తల్లిదండ్రులు దిక్కులేని వారయ్యారు. వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత బంధువులు కోరుతున్నారు.


శ్రీకాంత్‌రెడ్డి (ఫైల్‌ఫొటో)

మొక్కజొన్న సాగుకుపై రైతన్న ఆశలు

90 నుంచి 120 రోజుల్లో చేతికి పంట - తక్కువ ఖర్చు..అధిక దిగుబడి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

మొక్కజొన్న సాగుపై రైతులు ఆశలు పెట్టుకున్నారు. 90 రోజుల నుంచి 120 రోజుల్లో పంట చేతికి రావడమే కాకుండా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి వస్తుందని రైతన్నలు ఆశతో ఉన్నారు. మొక్కజొన్న పొత్తులకు, ఎండిన గింజలకు మంచి ధర లభిస్తుండడంతో రైతులు ఖరీఫ్‌లో మొక్కజొన్న పంట సాగుచేశారు. పులివెందుల నియోజకవర్గం పరిధిలో రబీలో 1,800 ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగులో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. మొక్కజొన్న సాగులో సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే తక్కువ ఖర్చుతో ఆశించిన అధిక దిగుబడులు పొందవచ్చని అధికారులు సూచిస్తున్నారు. విత్తన రకాలు 100 నుంచి 120 రోజుల్లో పంట చేతికి వచ్చే దీర్ఘకాలిక రకాలు డీహెచ్‌ఎం-113, బయో-9681, 900 ఎంగోల్డ్‌లో 90 నుంచి 100 రోజుల్లో పంట చేతికి వచ్చే మధ్యకాలిక రకాలు డీహెచ్‌ఎం-111, డీహెచ్‌ఎం-119, కేహెచ్-510, కేహెచ్-9541, బయో-9637, ఎంసీహెచ్-2, కోహినూర్, కేహెచ్‌ఎస్-25860 రకాలున్నాయి. 90 రోజులకన్నా తక్కువ కాలపరిమితి ఉన్న డీహెచ్ఎంఎం-1, వీఎల్49, ఎంఎంహెచ్-133, ఎంఎంహెచ్-3342 రకాలు అనుకూలం. ఎకరానికి హైబ్రిడ్ రకాలు 7-8 కిలోలు, తీపి మొక్కజొన్న 3-4 కిలోలు, పేలాల మొక్కజొన్న 5 కిలోల విత్తనాలు అవసరం అవుతాయి. ఎకరాకు 175 కిలోల యూరియా, 150 కిలోల సింగిల్ సూపర్ ఫాస్పేట్, 35 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులు అవసరమని రైతులు పేర్కొంటున్నారు. మొక్కజొన్న పంటలో కలుపు నివారణకు అట్రాజెన్ మందుకు బదులు పెండిమిథాలిన్ మందును



ఎకరాకు ఒక లీటరు చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి. విత్తిన 30 రోజుల తర్వాత 2-4-డి సోడియం సాల్ట్ ఎకరాకు అర కిలో చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. విత్తిన 30-45 రోజులకు అంతర కృషి చేసి కలుపు మొక్కలను నివారించుకోవాలి. ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు మెండుగానే కురుస్తాయి కాబట్టి ప్రత్యేకంగా నీటిని పెట్టాల్సిన అవసరం రాదు. మొక్కజొన్న పైరును కాండం తొలుచు పురుగు ఆశిస్తుంటుంది. దీని నివారణకు మోనోక్రోటోఫాస్ మందును లీటరు నీటికి 1.6 మిల్లీలీటర్ల చొప్పున కలిపి పిచికారీ చేయాలి. ఎకరాకు మూడు కిలోల కార్బోఫ్యూరాన్ గుళికల మందును మొవ్వ సుడుల్లో వేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

గౌరవ వేతనం ఇవ్వలేదని ఎంపిటిసిల నిరసన

మండల సమావేశం బహిష్కరణ - నిధులు, ఖర్చులు తెలపలేదని ఆగ్రహం


ఎంపిటిసిలతో మాట్లాడుతున్న పౌర సమాచార అధికారి అరుంధతి

ప్రజాశక్తి - ముద్దనూరు

తమకు రెండేళ్లుగా గౌరవవేతనం ఇవ్వలేదని వైసిపి ఎంపిటిసిలు మండల సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సభా భవనంలో గురువారం ఏర్పాటు చేశారు. సమావేశాలకు ఎంపిపి ప్రదీప్‌రెడ్డి గైర్హాజరు కావడంతో తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని ఎంపిటిసిలు ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపికి చెందిన ఎంపిటిసిలు ఇంద్రాణి, కళావతి, పుష్పలత, రేణుకా, సరస్వతి, ఏషోబు సమావేశానికి వెళ్లకుండా ఎంపిపి గదిలో కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. జగన్ పాలనలో కేవలం ఒకటిన్నర సంవత్సరం మాత్రమే రూ.3వేలు ప్రకారం గౌరవ వేతనం వచ్చిందన్నారు. రెండేళ్ల నుంచి గౌరవ వేతనం ఇప్పటికీ రాలేదని తెలిపారు. నాలుగేళ్ల నుంచి మండలానికి మంజూరైన నిధులు, ఖర్చుల వివరాలు చెప్పలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కో ఎంపి టిసికి గరిష్టంగా ఏడాదికి రూ.36వేలు గౌరవ వేతనం రావాల్సి ఉందన్నారు. ఎంపిటిసిల వేతనాలు, మండల నిధులు, ఖర్చుల వివరాలు అడుగుతున్నా నాలుగేళ్లలో ఒక్క ఎంపిడిఒ కూడా సరైన సమాచారం ఇవ్వలేదని వాపో యారు. సమావేశానికి హాజరైతే సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా మని పౌర సమాచార అధికారి అరుంధతీ ఎంపిటిసిలకు నచ్చజెప్పినా వినక పోవడంతో చేసేదేమి లేక సమావేశం వాయిదా వేశారు. 2024 సంవ త్సరా నికి సంబంధించి ఎంపిటిసిల వేతన బిల్లులు పెట్టామన్నారు. ప్రభు త్వం వేతనాలు తక్కువ మంజూరు చేసిందన్నారు. శుక్రవారం మళ్లీ సమావేశం నిర్వహిస్తామని ఎంపిడిఒ ముకుందారెడ్డి తెలిపారు.

ముదురుతున్న కాంట్రాక్ట్ వివాదం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండలంలోని చిలమకూరు గ్రామంలో ఉన్న అల్ట్రాటెక్ పరిశ్రమంలో కొన్ని రోజులుగా జరుగుతున్న కాంట్రాక్ట్ వివాదం ముదురుతోంది. గత ప్రభుత్వ హయాంలో (జమ్మలమడుగు నియోజకవర్గం) మాజీ వైసిపి ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి గ్రూపువారు పలు కాంట్రాక్టులు చేసుకునేవారు. ప్రస్తుతం కొన్నిచోట్ల వారి మనుషులు కాంట్రాక్టు చేస్తుండడంతో ప్రస్తుత ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తన గ్రూపు వారికి ఇవ్వాల్సిందే అని పట్టబట్టారు. ఈ క్రమంలో నాపరాయి మైనింగ్ నుంచి లోడింగ్ చేసుకుని టిప్పర్ల ద్వారా సిమెంట్ పరిశ్రమలోని కిల్లన్‌కు తరలిస్తారు. ప్రస్తుతం ఆ కాంట్రాక్ట్‌ను చెన్నైకు సంబంధించిన ఒక సంస్థ నిర్వహిస్తోంది. ఏప్రిల్ నెలాఖరున వారి గడువు తీరనున్నట్లు సమాచారం. ఆ కాంట్రాక్టు తమకు ఇవ్వాలని కోరుతూ గత నెల రోజులుగా ఎమ్మెల్యే ఆది గ్రూపు వారు పరిశ్రమ యాజమాన్యాన్ని అడుగుతున్నారు. వారు పట్టించుకోలేదని మైనింగ్‌లో నుంచి నాపరాయి టిప్పర్లు వెళ్లకుండా ఎమ్మెల్యే ఆది గ్రూపువారు గత నెల రోజులుగా అడ్డుకుంటున్నారు. ఇందుకు అల్ట్రా టెక్ సిమెంట్ పరిశ్రమ ప్రతినిధులు కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డితోపాటు ఆయన అనుచరులు అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమ కార్యకలాపాలకు అడ్డు తగులుతున్నారని, ఎర్రగుంట్లలో ఉన్న మరొక పరిశ్రమ నిలిచిపోయే ప్రమాదం ఉందని ఫిర్యాదులో వివరించినట్లు తెలుస్తోంది. ఈనెల 13న అల్ట్రాటెక్ ప్రతినిధులు పట్టణ పోలీస్ స్టేషన్‌లో


అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమ వద్ద ఉన్న పోలీసులు, సెక్యూరిటీ

ఫిర్యాదు చేయడంతో ప్రధాన అనుచరుడు జగదీశ్వర్‌రెడ్డితోపాటు మరో 11 మందిపై కేసు నమోదైంది. టిప్పర్లు వెళ్లనివ్వకుండా మూడు రోజులు అడ్డగించి సిమెంట్ ప్లాంట్ వారు కారణమయ్యారు. ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం నుంచి పోలీసు పహారా ఏర్పాటు చేశారు. అల్ట్రాటెక్ యాజమాన్యం కూడా సెక్యూరిటీ అధికారులను పెంచింది. గురువారం నుంచి యథావిధిగా అల్ట్రాటెక్ కార్యకలాపాలు జరుగుతున్నాయి.


దెబ్బతిన్న అరటి తోటను పరిశీలిస్తున్న ఎంపీ అవినాష్‌రెడ్డి

దెబ్బతిన్న అరటికి పూర్తి స్థాయి నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి - లింగాల

పెనుగాలులు, వడగండ్ల వర్షం ప్రభావంతో నేలకొరిగిన అరటి పంటను ప్రామాణికంగా అంచనా వేసి నష్టం పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి డిమాండ్ చేశారు. గాలి వేగం సామర్థ్యాన్ని ప్రామాణికంగా తీసుకుని నష్ట పరిహారం చెల్లించే విధానాన్ని పరిగణలోకి తీసుకోవడం సరికాదన్నారు. లింగాలలో ఇటీవల వీచిన గాలులకు దెబ్బతిన్న అరటి పంటను గురువారం ఆయన పరిశీలించారు. ఏ మేరకు పంట దెబ్బతిందో గుర్తించి సంబంధిత రైతులతో మాట్లాడారు. అనంతరం ఎంపీ విలేకరులతో మాట్లాడుతూ మూడు వారాల నుంచి లింగాల మండలంలో 2,150 ఎకరాల్లో అరటి పంట పూర్తిగా దెబ్బతిందన్నారు. దాదాపు రూ.42 కోట్లు పెట్టుబడి నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు. నష్టపోయిన రైతులకు సకాలంలో పరిహారం చెల్లించకపోతే బాధిత రైతులతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. వైసిపి మండల కన్వీనర్ బాబురెడ్డి, వైసిపి పులివెందుల నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షుడు సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మల్లికేశవరెడ్డి, యుత్ లీడర్ మనోహరరెడ్డి పాల్గొన్నారు.

'ఉపాధి' బకాయిలను వెంటనే విడుదల చేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు బకాయిలు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్, సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్‌కుమార్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని సోమిరెడ్డిపల్లె పంచాయతీలో ఉపాధి పని ప్రదేశాన్ని గురువారం వారు పరిశీలించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి కూలీలు గతంలోలా సమ్మర్ అవవెన్సులు అమలు చేయాలన్నారు. పనికరాలు, మజ్జిగ, నీళ్ల పంపిణీ, రవాణా ఖర్చులను యథావిధిగా అమలు చేయాలన్నారు. సకాలంలో వర్షాలు పడకపోవడం వల్ల కూలీలకు 200 రోజులు పనిదినాలు కల్పించాలని, రూ.600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సోమిరెడ్డిపల్లి రెవెన్యూ పొలంలో భూ కబ్జాదారుల వద్ద ఉన్న భూములను స్వాధీనం చేసుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఎర్రంపల్లి చెరువు కూడా ఆక్రమణలో ఉందన్నారు. భూ కబ్జాదారుల వద్ద ఉన్న భూములను స్వాధీనం కోసం ఈ నెల 21న వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు సుబ్బమ్మ, సరోజనమ్మ, చిన్నక్క, దస్తగిరి పాల్గొన్నారు.

స్టేట్ హాజ్ కమిటీ మెంబర్‌గా మహబూబ్ బాషా

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హాజ్ కమిటీ సభ్యుడిగా రాష్ట్ర ప్రభుత్వం షేక్ మహబూబ్ బాషాను నియమించింది. మహబూబ్ బాషా గతంలో తెలుగుదేశం పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులుగా పని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సమస్యలను కమిటీ దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ముస్లింల ప్రగతి కోసం పాటుపడతానన్నారు. హాజ్ కమిటీ సభ్యునిగా ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, టిడిపి పులివెందుల నియోజకవర్గం ఇన్‌ఛార్జి రవీంద్రనాథ్‌రెడ్డికి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.




విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలి

ప్రజాశక్తి - చాపాడు(మైదుకూరు)

మైదుకూరు మండలంలోని ఓబులాపురం, అప్పనపల్లి, చెర్లోపల్లి పంచాయతీలలో యుటిఎఫ్ ముద్రించిన కరపత్రాలతో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా సహా అధ్యక్షుడు వై.రవికుమార్ మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న ప్రభుత్వ బడిలోనే తమ పిల్లలను చేర్పించాలని, ప్రభుత్వ బడిని బలోపేతం చేయాలని, ఊరి బడిని కాపాడుకునే బాధ్యత ఊర్లోని తల్లిదండ్రుల మీద ఉందని కోరారు. నేటి ప్రభుత్వం సంస్కరణల పేరుతో పాఠశాలల విలీనం చేస్తుందని, దాన్ని ఎక్కడికక్కడ విద్యార్థుల తల్లిదండ్రులే అడ్డుకోవాలని, ఊరి బడిని కాపాడుకోవాలని సూచించారు. తరలిపోతే భవిష్యత్తులో విద్య కార్పొరేట్ మయం అవుతుందన్నారు. ఇందులో భాగంగానే యుటిఎఫ్ విద్యార్థుల తల్లిదండ్రులను చైతన్య పరిచి రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి పిలుపునిస్తుందన్నారు. అందుకు తల్లిదండ్రుల సిద్ధంగా ఉండాలన్నారు. ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొని రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హుస్సేన్ పీరా, పాండురంగయ్య, రాజమ్మ, వరలక్ష్మి, మహేష్ పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాలల్లో పేదలకు 25 శాతం అవకాశం

ప్రజాశక్తి - చాపాడు

ప్రయివేట్ పాఠశాలల్లో పేద విద్యార్దులకు 2025-2026 విద్యా సంవత్సరానికి 1వ తరగతిలో 25శాతం ఉచిత సీట్లు లాటరీ పద్ధతిలో కేటాయించుటకు షెడ్యూల్, మార్గదర్శకాలతో కూడిన నోటిఫికేషన్ ఉత్తర్వులు జారీ అయ్యాయని ఎంఇఒలు రవిశంకర్, వంశీకృష్ణ తెలిపారు. అనాథ పిల్లలు, హెచ్ఐవి బాధితుల పిల్లలు, విభిన్నప్రతిభావంతులకు 5శాతం, ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకు 4శాతం బలహీన వర్గాలకు (బీసీ, మైనార్టీ, ఓసీ) చెందిన పిల్లలకు 6శాతం సీట్లు ఉంటాయన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ఈనెల 19 నుండి 26 వరకు ఉంటుందన్నారు. అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

నేటి నుంచి అంకాలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

ప్రజాశక్తి - ఖాజీపేట

మండల పరిధిలోని తుడుమల దిన్నె గ్రామంలో శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ దేవి విగ్రహ శిఖర బలిపీఠ ధ్వజ ప్రతిష్టాపన కార్యక్రమాలు శుక్రవారం నుంచి మూడు రోజులపాటు ఘనంగా జరగనున్నాయి. శుక్రవారం ప్రత్యేక పూజలు, శనివారం గ్రామోత్సవం, ఆదివారం విగ్రహ ప్రతిష్టాపన ఉంటుందని ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామస్తులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఎడ్లచే బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

మైదుకూరులో..

చాపాడు (మైదుకూరు) : మైదుకూరు అంకాలమ్మ తల్లి తిరుణాల మహొత్సవాన్ని శుక్రవారం నుంచి ఈనెల 21వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం బియ్యం కొలతతో తిరుణాల మహొత్సవం ప్రారంభమవుతుందన్నారు. 19న శుద్ధబూతి, ఆర్కెస్ట్రా, 20న బోనాలు, సుడిబండి ఉత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం గుండు ఎత్తే పందేలు నిర్వహించి విజేతలకు 20 తులాలు, 10 తులాల వెండి అందజేయనున్నట్లు తెలిపారు. చివరి రోజున సోమవారం రాష్ట్రస్థాయి ఎడ్లచే బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి బహుమతిగా రూ.1,50,116, రెండవ బహుమతిగా రూ.1లక్ష, మూడో బహుమతి రూ.75 వేలు, నాలుగో బహుమతి రూ.50 వేలు, 5వ బహుమతి రూ.30వేలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

త్వరలోనే 'ఉపాధి' బిల్లులు చెల్లింపు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం కింద పనులు చేసిన కూలీలకు త్వరలోనే బిల్లులు పడే అవకాశం ఉందని ఎంపిడిఒ కృష్ణమూర్తి, ఎపిఒ జయభారతి పేర్కొన్నారు. మండలంలోని అంకాలమ్మ గూడూరు, కోరగుంట పల్లెలో జరుగుతున్న ఉపాధి పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలు తమకు 8 వారాలుగా వేతనాలు రావడంలేదని ఎంపిడిఒ దృష్టికి తెచ్చారు. డబ్బు రాక చాలా ఇబ్బందులు పడుతున్నామని కూలీలు తెలిపారు. అనంతరం ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రభుత్వం త్వరలోనే బిల్లులు మంజూరు చేస్తుందన్నారు. ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలని క్షేత్రస్థాయిలోని సిబ్బందికి సూచించారు. గ్రామంలో తాగునీటి సమస్యపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

సింహాద్రిపురం ఎస్ఐగా రవికుమార్

ప్రజాశక్తి - సింహాద్రిపురం



సింహాద్రిపురం ఎస్ఐగా రవి కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మట్కా, జూదం, బెట్టింగ్‌పై ఉక్కుపాదం మోపుతామన్నారు. ప్రజలు తమ సమస్యలను నిర్భ యంగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి చెప్పవచ్చన్నారు. రవికుమార్ బద్వేల్ అర్బన్ నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న తులసి నాగప్రసాద్ కడప తాలూకా పోలీస్‌స్టేషన్లకు బదిలీ అయ్యారు.

ఎస్‌సి కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి -చాపాడు

మండలంలోని 22 గ్రామపంచాయతీలోని ఎస్‌సి వారు రాయితీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ కార్యాలయ ఎఒ రామానుజం తెలిపారు. 30 యూనిట్లు మంజూరయ్యాయని అన్నారు. మే 10 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. అర్హులైన వారు సద్వినియోగం చేసు కోవాలని, ఇంటర్వ్యూ ఆధారంగా రుణాలు మం జూరవుతాయని తెలిపారు.